# India-Bangladesh Maitri Diwas

December 02, 2021

# భారత్-బంగ్లాదేశ్ మైత్రీ దివస్

డిసెంబర్ 02, 2021

1. బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవానికి హాజరయ్యేందుకు 2021లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ బంగ్లదేశ్ పర్యటన సందర్భంగా, డిసెంబర్ 06వ తేదీని మైత్రీ దివస్ (స్నేహితుల దినోత్సవం)గా జరుపుకోవాలని నిర్ణయించారు. బంగ్లాదేశ్ విముక్తికి 10 రోజుల ముందు, 1971 డిసెంబర్ 06న బంగ్లాదేశ్‌ను భారత్ అధికారికంగా గుర్తించింది. బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకున్న మొట్టమొదటి దేశాల్లో భారత్ కూడా ఒకటి.

2. ఢాకా మరియు ఢిల్లీతో పాటు ప్రపంచవ్యాప్తంగా 18 దేశాలలో ఈ మైత్రీ దివస్‌ను జరుపుకుంటున్నారు. ఈ దేశాల్లో బెల్జియం, కెనడా, ఈజిప్ట్, ఇండోనేషియా, రష్యా, ఖతర్, సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జపాన్, మలేషియా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, స్విట్జర్లాండ్, థాయ్‌లాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) మరియు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ) ఉన్నాయి. ఎన్నో రక్తతర్పణాలు, మరెన్నో ఉమ్మడి త్యాగాలతో భారత్ మరియు బంగ్లాదేశ్ ప్రజల మధ్య నెలకొన్న విస్తృతమైన ఇంకా విడదీయరాని స్నేహ బంధానికి ఈ మైత్రీ దివస్ వేడుక నిర్వహణ అనేది ప్రతిబింబంగా నిలుస్తుంది.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 02, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.